ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 72 | పేజీలు: 6 | వెల: రూ.3/- | మంగళవారం 24 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## రైతుభరోసా విజయవంతంతో
# నేడు రైతునేస్తం సభ



- త్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం
- చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ ఆమోదం
- కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ మినిట్స్ నోట్ అందచేత
- కొత్తగా స్పోర్ట్స్ పాలసీకి కేబినేట్ ఆమోదం
- రైతుభరోసా విజయవంతంతో నేడు రైతునేస్తం సభ
- బనకచర్లపై రాజీపడేది లేదని నిర్ణయం
- కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, జూన్ 23 (ప్రభాత ఉదయం)**

చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ మేర ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. కాళేశ్వరం కమిషన్ కోరిన మేరకు కేబినేట్ మినిట్స్ వివరాలు అందించాలని నిర్ణయించారు. అలాగే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా జమ అయినందున మంగళవార రాష్ట్రవ్యాప్తంగా భరోసా రైతు నేస్తం సభలు నిర్వహించాలని నిర్ణయించారు. సోమవారం సుదీర్ఘంగా భేటీ అయిన కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. నేటితో రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందని, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని తెలిపారు. రైతుభరోసా కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేబినెట్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు.



## రైతు భరోసా విజయోత్సవ సభ ఏర్పాట్లను
# పరిశీలించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జూన్ 23 (ప్రభాత ఉదయం)**

రైతు భరోసా విజయోత్సవ సభ ను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబోయే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు, దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు.

## ఇజ్రాయెల్ దాడుల్లో 500కు చేరిన
# మృతుల సంఖ్య



- ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో భారీగా మరణాలు
- మృతుల సంఖ్య రెట్టింపు ఉండవచ్చంటున్న మానవ హక్కుల సంస్థలు
- అంతర్జాతీయ మీడియా సంస్థలపై ఇరాన్ ఆంక్షలు

2

# ఉప ఎన్నికల్లో సత్తా చాటిన ఆప్

- గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ
- కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్.. కాంగ్రెస్ వశమైన నిలంబర్
- రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్



2



## ఇరాన్‌లోని 6 వైమానిక స్థావరాలపై
# విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

- యుద్ధ విమానాలు, మిస్సైల్ గోదాం ధ్వంసం
- దాడులు కొనసాగుతాయని ఐడీఎఫ్ స్పష్టం

2

## జిల్లాల పర్యటనకు
# మీనాక్షి నటరాజన్ నిర్ణయం

- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై ఫోకస్
- గాంధీభవన్ భేటీలో పలు అంశాలపై సమీక్ష



**హైదరాబాద్, జూన్ 23 (ప్రభాత ఉదయం)**

ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరోసారి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. త్వరలోనే 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నియోజికవర్గ నేతలతో మాట్లాడిన మీనాక్షి నటరాజన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు చర్చించారు. పిసిసి చీఫ్ మహేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భేటీ జరిగింది. సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్.త్వరలోనే ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్న మీనాక్షి నటరాజన్.. ఒక్కో గ్రామంలో నియోజకవర్గ నేతలు రాత్రి బస చేసి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు.నామినేటెడ్ పోస్టులు రాని వారికి చోటు కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, దాని ఆధారంగానే ఇటు పార్టీలో అటు ప్రభుత్వంలో పదవుల పంపిణీ జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్?చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీని ప్రాతిపదికగా తీసుకొని పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం పీసీసీ అబ్జర్వర్లు, అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా పీసీసీ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా, మండల అధ్యక్షులను ఏ ప్రాతిపదికన నియమించాలి? ఎవరిని నియమించాలి? అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా సమాజంలో ఎవరి వాటా వారికే అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతామని చెప్పారు. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా ఇదే పద్ధతిని పాటిస్తామని అన్నారు.



## ఫోన్ ట్యాపింగ్ వివాదంలో
# మరో కీలక పరిణామం


- మాజీ సిఎస్ శాంతి కుమారి తదితరుల విచారణ

**హైదరాబాద్, జూన్ 23 (ప్రభాత ఉదయం)**

ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా ఈ కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) రఘునందన్ రావులను విచారణకు పిలిచి వారి స్టేట్‌మెంట్లను నమోదు చేసింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, సెక్షన్ 5(2) ప్రకారం, ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లేదా డీజీపీ అనుమతితో పాటు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ అనుమతీ తప్పనిసరి. ట్యాపింగ్ చేయాల్సిన నెంబర్ల జాబితాను రివ్యూ కమిటీ పరిశీలించి, అనుమతిని కేంద్రానికి పంపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం సుమారు 618 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ కోసం రివ్యూ కమిటీకి సమర్పించింది.

# కంచ గచ్చిబౌలి భూములపై విచారణ వాయిదా

- సుప్రీంకోర్టులో విచారణ నేపథ్యంలో హైకోర్టులో వాయిదా
- మూడు వారాల పాటు విచారణను వాయిదా వేసిన సీజే ధర్మాసనం
- ప్రభుత్వం టీజీఐఐసీకి భూములు కేటాయించడంపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాలు



**హైదరాబాద్, జూన్ 23 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో కొనసాగుతున్న విచారణ వాయిదా పడింది. ఈ భూములకు సంబంధించి దాఖలైన పలు ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై (పిల్) విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే, కంచ గచ్చిబౌలిలోని వివాదాస్పద భూములను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థకు (టీజీఐఐసీ) అప్పగించింది. ఈ భూములను అభివృద్ధి చేసి, ఐటీ కంపెనీలకు కేటాయించేందుకు టీజీఐఐసీ ప్రణాళికలు కూడా సిద్ధం చేసింది. ఈ క్రమంలో, సదరు భూములను యంత్రాలతో చదును చేసే పనులు ప్రారంభించడంతో, ఈ చర్యలను నిలుపుదల చేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా నాలుగు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి.

# ఇజ్రాయెల్ దాడుల్లో 500కు చేరిన మృతుల సంఖ్య

**ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో భారీగా మరణాలు**

**మృతుల సంఖ్య రెట్టింపు ఉండవచ్చంటున్న మానవ హక్కుల సంస్థలు**

**అంతర్జాతీయ మీడియా సంస్థలపై ఇరాన్ ఆంక్షలు**



**న్యూఢిల్లీ, జూన్ 23 (ప్రభాత ఉదయం)**

ఇరాన్‌పై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడుల కారణంగా మృతుల సంఖ్య 500కు చేరిందని ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ దాడుల్లో సుమారు మూడు వేల మంది గాయపడినట్లు ఆ దేశ ఆరోగ్య శాఖ అధికారికంగా ప్రకటించింది. జూన్ 13వ తేదీ నుంచి ఇజ్రాయిల్, ఇరాన్‌పై దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ మీడియా సంస్థలపై ఇరాన్ ప్రభుత్వం ఆంక్షలు విధించడంతో, ఆ దేశంలోకి ప్రవేశించడం అనేక వార్తా సంస్థలకు సాధ్యపడటం లేదు. దీంతో, ఇజ్రాయిల్ దాడుల వల్ల జరిగిన వాస్తవ నష్టంపై స్పష్టమైన అంచనాకు రావడం కష్టతరంగా మారింది. అయితే, ఇరాన్‌లో పనిచేస్తున్న మానవ హక్కుల సంస్థలు మాత్రం మృతుల సంఖ్య అధికారిక లెక్కల కంటే రెట్టింపుగా ఉండవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ గగనతలంలోకి వాణిజ్య విమానాలు ప్రవేశించడం లేదు. తాజా సమాచారం ప్రకారం, ఇరాన్‌తో పాటు ఇరాక్, సిరియా, జోర్డాన్, లెబనాన్ గగనతలాలను కూడా వాణిజ్య విమానయాన సంస్థలు పూర్తిగా దూరం పెట్టినట్లు తెలుస్తోంది. దీని ప్రభావంతో దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం సుమారు 120 విమానాలు ఆలస్యంగా నడిచాయి. జోర్డాన్‌లోని క్వీన్ అలియా అంతర్జాతీయ విమానాశ్రయంలో దాదాపు 40 శాతం విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. యునైటెడ్ ఎయిర్‌లైన్స్ సంస్థ దుబాయ్‌కి వెళ్లే తమ విమానాలను జూలై 3వ తేదీ వరకు రద్దు చేయగా, బ్రిటీష్ ఎయిర్‌వేస్ కూడా దుబాయ్, దోహాలకు తమ విమాన సర్వీసులను నిలిపివేసినట్లు ప్రకటించింది. ఈ పరిణామాలు పశ్చిమాసియాలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకేదేశం



ఉప్పర్ పల్లి చైతన్య విల్లాస్ కాలనీ శ్రీ రామాలయంలో అరటి మొక్క నాటుతున్న మహిళా మోర్చ జిల్లా కార్యదర్శి మేకల వనితారెడ్డి



రాజేంద్రనగర్ లో డాక్టర్ శ్యామ్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు



రాజేంద్రనగర్ లో మొక్కలు నాటుతున్న బిజెపి నాయకులు

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్**

**370 ఆర్టికల్ వద్దకు శ్యాంప్రసాద్ ముఖర్జీ కృషి..**

**రాజేంద్రనగర్ లో ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్.**

రాజేంద్రనగర్,జూన్23(ప్రభాత ఉదయం) దేశ సమైక్యత,సమగ్రత కోసం జనసంఘ్ పార్టీని స్థాపించి ఏక్ దేశమే దో విధాన్,దో ప్రదాన్,ధోనిషాన్, నహీ ఛలెంగే అని నినాదించి ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన వీరుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ కొనియాడారు.సోమవారం జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శివరాంపల్లి,ఉప్పర్ పల్లి,బుద్వేల్,ఎర్ర బోడ,లలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బీజేపీ నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా డివిజన్ పార్టీ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం వై.శ్రీధర్ మాట్లాడుతూ...దేశం మొత్తానికి హిందువులకు, ముస్లీంలకు ఒకేవిధమైన పౌరసత్వం ఉండాలని ఉద్ఘటించారు. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కలిగించే ఆర్టికల్ 370ని కాంగ్రెస్ పార్టీ విధానాన్ని ముఖర్జీ వ్యతిరేకించారు. దేశ విభజన, భెంగాల్ విభజన డాక్టర్‌శ్యాంప్రసాద్ ముఖర్జి వ్యతిరేకించారన్నారు.ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని అంటూ ఏక్ భారత్ అనే నినాదంతో అందరిని ఏకతాటిపై తీసుకురావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు.శ్యామ ప్రసాద్ ముఖర్జీ మొదటి ఉద్యమంలోనే పార్టీ చేపట్టిన పోరాటంలో జమ్మూ కాశ్మీర్ లో అరెస్ట్ చేయడంతో జైల్లో బలిదానం కావడం జరిగిందన్నారు.దేశ సమగ్రత కోసం సమైక్యత కోసం ప్రారంభించబడిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని,దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటం కోసం బలిదానం చేసిన చరిత్ర భారతీయ జనసంఘ్ మొదటి అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బొక్క బాల్ రెడ్డి, బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి,కోరని సదానంద్ ,హరి కిషన్ జీ,సోల్కర్ రెడ్డి,బాబురావు,వాసు,రవీంద్ర,కోరని క్రాంతి,శ్రీకాంత్ రెడ్డి,బండారి బాలకృష్ణ,మల్లేష్ చారి, వెంకటేష్,రజినికాంత్, టీ.మల్లేష్ ,రాకేష్ గౌడ్, తిరుమలేష్,పద్మావతి,వేణుగోపాల్,తుంగ ఇంద్ర రెడ్డి,సరితరెడ్డి, రమణ, విజయ్ యాదవ్, రాజశేఖర్‌రెడ్డి,పవన్,పవన్ రాజ్,జంగయ్య , జ్ఞానేశ్వర్,పెంటయ్య,రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్‌లోని 6 వైమానిక స్థావరాలపై

# విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

**న్యూఢిల్లీ, జూన్ 23 (ప్రభాత ఉదయం)**

ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు మరోసారి విరుచుకుపడ్డాయి. ఇరాన్‌లోని పశ్చిమ, తూర్పు, మధ్య ప్రాంతాల్లోని 6 వైమానిక స్థావరాలపై సోమవారం భీకర దాడులు చేశాయి. ఈ దాడుల్లో ఒక రీఫ్యూయెలింగ్ విమానం, ఎఫ్-14, ఎఫ్-5, ఏహెచ్-1 రకం 15 యుద్ధ విమానాలు, పలు హెలికాప్టర్లు ధ్వంసమయ్యాయి. ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే మిస్సైళ్లను నిల్వ చేసిన గోదాంను, పెద్దసంఖ్యలో మిస్సైల్ లాంచ్ ప్యాడ్లను సెంట్రల్ ఇరాన్‌లోని కర్మన్‌షా ఏరియాలో ఇజ్రాయెలీ ఫైటర్ జెట్లు ధ్వంసం చేశాయి. తమ ఫైటర్ జెట్లపై దాడి కోసమే ఆయా మిస్సైళ్లు, యుద్ధ విమానాలను ఇరాన్ సిద్ధంగా ఉంచిందని ఇజ్రాయెలీ ఆర్మీ(ఐడీఎఫ్) ఆరోపించింది. తమ దాడుల్లో పలు భూగర్భ బంకర్లు కూడా ధ్వంసమయ్యాయని పేర్కొంది. ఇజ్రాయెల్ రక్షణ కోసం ఇరాన్ గగనతలంపై పట్టును పెంచుకునేందుకు తమ దాడులు ఇకపైనా కొనసాగుతాయని ఐడీఎఫ్ స్పష్టం చేసింది. ఇరాన్ మిస్సైల్ దాడుల నుంచి తమ దేశాన్ని కాపాడుకుంటామని తేల్చి చెప్పింది. ఈ మేరకు వివరాలతో టెలిగ్రామ్ వేదికగా ఒక పోస్ట్ చేసింది. తాము దాడికి పాల్పడిన ఇరాన్‌లోని మెహ్రాబాద్, మషద్, డెజ్‌ఫుల్ వైమానిక స్థావరాల ఫొటోలను ఈ పోస్ట్‌లో ఇజ్రాయెల్ ఆర్మీ జతపర్చింది. ఇక ఈ వైమానిక స్థావరాల నుంచి ఇరానీ విమానాలు టేకాఫ్ కాలేవని తెలిపింది. నిఘా వర్గాల నుంచి అందిన పక్కా సమాచారం ప్రకారమే ఈ దాడులు చేశామని పేర్కొంది. ఆదివారం(జూన్ 22న) తెల్లవారుజామున ఇరాన్‌లోని మూడు అణు స్థావరాలపై అమెరికా దాడులు జరిపిన వెంటనే, ఇజ్రాయెల్‌పైకి ఇరాన్ పెద్దఎత్తున మిస్సైళ్లతో దాడి చేసింది. దీనికి ప్రతీకారాన్ని తీర్చుకునేందుకు ఇజ్రాయెల్ సోమవారం ఇరాన్‌పై తీవ్రదాడులు చేసింది.

### ఇజ్రాయెల్, అమెరికాలకు గుణపాఠం చెబుతామంటున్న ఇరాన్

తమ అణుస్థావరాలపై దాడులు చేసినందుకు అమెరికా, ఇజ్రాయెల్‌లకు తగిన గుణపాఠం చెబుతామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హెచ్చరించారు. అమెరికాకు గట్టి సమాధానం ఇస్తామని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ వార్నింగ్ ఇచ్చారు. ప్రపంచదేశాలకు ముడి చమురు, సహజ వాయువు సరఫరాకు కీలకమైన హార్ముజ్ జలసంధిని మూసివేసే ప్రతిపాదనకు ఆదివారం రోజు ఇరాన్ పార్లమెంటు ఆమోదం తెలిపింది. దీనిపై ఖమేనీ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న ఈ ఉద్రిక్తతలపై భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.



### మరో మోసాద్ ఏజెంట్‌కు ఉరి-డబ్బు కోసమే గూఢచర్యం

ఇజ్రాయెల్ పెంచిపోషిస్తున్న మోసాద్ ఏజెంట్లు ఇరాన్‌కు పెద్ద తలనొప్పిగా మారారు. వాళ్లు అందిస్తున్న కచ్చితమైన సమాచారం ఆధారంగానే ఇరాన్ సైనిక ఉన్నతాధికారులను ఇజ్రాయెల్ మట్టుబెడుతోంది. ఈనేపథ్యంలో సోమవారం రోజు మహ్మద్ అమీన్ మహ్దవీ షాయెస్తెహ్ అనే మోసాద్ ఏజెంటును ఇరాన్ ఉరితీసింది. ఇరాన్‌లోని అల్‌బోర్జ్ ప్రావిన్స్‌లో ఉన్న ఘెజాల్ హెసార్ జైలులో అతడిని ఉరితీసినట్లు ఇరానీ మీడియాలో కథనాలు వచ్చాయి. ఆదివారం రోజు మాజిద్ మోసాయెబి, జూన్ 16న ఇస్మాయిల్ ఫెక్రీ అనే మోసాద్ ఏజెంట్లను ఉరితీశారు. ఇజ్రాయెల్‌తో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం ముగ్గురు మోసాద్ ఏజెంట్లకు ఇరాన్ ఉరిశిక్ష విధించింది. ప్రస్తుతం ఇరాన్ దర్యాప్తు సంస్థల అదుపులో పెద్దసంఖ్యలో మోసాద్ ఏజెంట్లు ఉన్నారు. వారిని కఠినంగా విచారిస్తున్నారు. ఇజ్రాయెల్‌తో వారికి ఉన్న సంబంధాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. త్వరలోనే మరింత మంది మోసాద్ ఏజెంట్లను ఉరితీసే అవకాశం ఉందని తెలుస్తోంది. వీరంతా డబ్బు కోసమే ఇజ్రాయెల్ తరఫున గూఢచర్యం చేస్తున్నట్లు అంగీకరిస్తున్నారు.




## ఉప ఎన్నికల్లో

# సత్తా చాటిన ఆప్

**న్యూఢిల్లీ, జూన్ 23 (ప్రభాత ఉదయం)**

గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో బిజెపికి ఓటమి తప్పలేదు. దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్లతేడాతో విజయం సాధించారు. గుజరాత్‌లో భాజపాకు పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ.. 2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్న ప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి భాజపాలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్‌లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు. పంజాబ్‌లోని లుథియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు, భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓట్లు; అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంపై కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు భాజపాతో విసిగివేసారిపోయారని, ఇప్పుడు వారంతా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. గుజరాత్‌లో రెండు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు

జరగ్గా.. విశావదర్‌లో ఆప్ అభ్యర్థి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఆప్‌ని ఓడించేందుకు భాజపా, కాంగ్రెస్ పంజాబ్, గుజరాత్ ఎన్నికల్లో పోటీ చేస్తే.. ప్రజలు వారిని తిరస్కరించారన్నారు. పంజాబ్‌లోని లుథియానా పశ్చిమ స్థానంలోనూ ఆప్‌ను గెలిపించడం ద్వారా పంజాబ్ ప్రజలు తమ ప్రభుత్వ పనితీరుకు ఆమోదం తెలిపారన్నారు. గుజరాత్‌లో భాజపా, ఆప్ మధ్యే ప్రత్యక్ష పోటీ ఉందన్న ఆయన.. భాజపాకు కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిపోయిందని ఆరోపించారు.

ఈ క్రమంలో రాజ్యసభకు ఎంట్రీ ఇవ్వబోతున్నారంటూ జరుగుతోన్న ప్రచారంపై ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. తాను రాజ్యసభకు వెళ్లడంలేదని స్పష్టం చేశారు. పంజాబ్‌లోని లుథియానా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజీవ్ అరోడా విజయం సాధించారు. దీంతో ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తే..ఖాళీ అయ్యే ఈ స్థానం నుంచి కేజ్రీవాల్ పెద్దలసభలో అడుగుపెట్ట బోతున్నారంటూ విపక్షాలు పలు వ్యాఖ్యానాలు చేస్తూ వచ్చాయి. అయితే, తాను రాజ్యసభకు వెళ్లట్లేదని స్పష్టత ఇచ్చిన కేజ్రీవాల్.. ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు నుంచి ఎవరు పోటీ చేయాలనేది ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు, కేరళలో నిలంబర్ అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఎల్డీఎఫ్‌కు షాక్ తగిలింది. ఈ సీటులో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ అభ్యర్థి ఆర్యదాన్ షౌకత్ సీపీఎం అభ్యర్థిపై 11,077 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. షౌకత్ ప్రముఖ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ తనయుడు. గత ఎన్నికల్లో ఎల్డీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన పీవీ అన్వర్ రాజీనామాతో ఈ సీటుకు ఉప ఎన్నిక అనివార్యమైంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లోని కాలీగంజ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. టీఎంసీ అభ్యర్థి అలీఫా అహ్మద్‌కు 32,308 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 13,144 ఓట్లు మాత్రమే వచ్చాయి. భాజపా అభ్యర్థి 11,987 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. టీఎంసీ సిట్టింగ్ ఎమ్మెల్యే నసీరుద్దీన్ అహ్మద్ మృతితో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం కాగా.. ఆయన కుమార్తె అలిఫా అహ్మద్‌ను దీదీ బరిలో నిలిపారు.

## బిజెపి ఎంపి రఘునందన్ రావుకు

# బెదిరింపులు

**చంపేస్తామంటూ మావోల పేరుతో కాల్**

**ఎంపి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

**హైదరాబాద్, జూన్ 23 (ప్రభాత ఉదయం)**



మెదక్ భాజపా ఎంపీ రఘునందన్‌రావు కు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి ఎంపీ హాజరైన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్ పీఏ లిఫ్ట్ చేశారు. బెదిరింపు కాల్‌పై డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్ ఫిర్యాదు చేశారు. బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావుని చంపేస్తామని పీపుల్స్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి బెదిరించారు. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఎంపీని హెచ్చరించారు. తాను మధ్యప్రదేశ్‌కి చెందిన మావోయిస్టునని ఓ ఆగంతకుడు ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడ్డాడు. అయితే ఆ ఫోన్ కాల్‌ని రఘునందన్‌రావు పీఏ ఎత్తాడు. 912143352974 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దమ్ముంటే కాపాడుకోండి అంటూ రఘునందన్‌ని ఆగంతకుడు బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. సోమవారం మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో రఘునందన్ రావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సమయంలోనే రఘునందన్‌రావుకి ఆగంతకుడి నుంచి ఫోన్ వచ్చింది. వెంటనే రఘునందన్ రావు అప్రమత్తమై తెలంగాణ డీజీపీ జితేందర్‌కి, సంగారెడ్డి ఎస్పీకి, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రఘునందన్ రావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాల్ నెంబర్ ఆధారంగా విచారణ చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఈ కాల్ వచ్చిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై బీజేపీ అగ్రనేతలు ఎంపీ రఘునందన్‌రావుకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.

### రూ. 30 లక్షల విలువ చేసే కోకైన్‌తో పాటు
# ఎక్స్ టాసిపిల్స్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**ఓ నైజీరియన్‌తో పాటు ఇద్దరు వ్యక్తుల అరెస్ట్**



వివరాలు వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్



పట్టుబడ్డ నిందితులు

బుద్వేల్, జూన్ 23(ప్రభాత ఉదయం) : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఇద్దరు వ్యకు బిలతో కలసి గోవా నుంచి కోకైన్, ఎక్స్ టాసి పిల్స్ తీసుకువచ్చి నగరంలో విక్రయిస్తున్న నైజీరియన్ కు చెందిన ఓ యువకుణ్ణి తెలంగాణ నార్కోటిక్ బ్యూరో పోలీసులతో పాటు నార్సింగ్ పోలీసులు ఆదివారం అల్కాపూరి టౌన్ షిప్ లో వలపన్ని పట్టుకున్నారు. వారి నుంచి రూ. 30 లక్షల విలువ చేసే కోకైన్ తో పాటు ఎక్స్ టాసి పిల్ లు , ఆరు సెల్ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. వివరాలను సోమవారం రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వెల్లడించారు. చుక్వు విక్టర్ పేరుతో నైజిరియా కు చెందిన చుక్వు మేకా విస్గమ్ ఒనేకా ఆలియాస్ చుక్వు ఎమెకా డివైన్ అలియాస్ మేజర్ కార్టల్ అనే యువకుడు సుడాన్ పాస్పోర్టు కలిగి నకిలీ వీసా పై 2022 డిసెంబరు 26న చదువుకోవడానికి ఇండియా కు వచ్చాడు. అ పాస్పోర్టును అధికారులు 2022 సీజ్ చేశారు. నైజీరియా కు వెళ్లిపోయిన చుక్వు మేకా విస్మ్ ఓనేకా పాస్పోర్టు ను కాల్చివేశాడు. 2024 డిసెంబరు 13న తిరిగి తన పేరుతో పాస్ పోర్టు ను తీసుకుని ఇండియా కు వచ్చాడు. . ఆ తర్వాత గోవా నుంచి కోకైన్ తీసుకువచ్చి నగరంలో విక్రయాలు చేస్తున్నాడు. అతనికి మణికొండ లో నివాసం ఉండే వెడ్డింగ్ ప్లానర్ గోపిశెటి రాజేశ్ (40), వచ్చిమ గోదావరి నివాసి మణికొండ లో నివాసం ఉంటు కారు డీలర్, రియల్ ఎస్టేట్ చేసే బొమ్మదేవర వీర రాజు (32)తో పరిచయం ఏర్పడింది. వీరు ముగ్గురు 2023లో రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో కోకైన్ విక్రయిస్తున్న కేసులో పట్టుబడి జైలుకు వెళ్లారు. 2025 మే 29 మంగళగిరి కి చెందిన పణిరాజు అనే యువకుడు అజీజ్ నగర్ లోని ఓ ఫామ్ హౌజ్లో రేవ్ పార్టీ నిర్వహించాడు. ఆ సందర్భంగా పణిరాజు మోకీల వద్ద గోపిశెట్టి రాజేశ్ ను కలసి ఆయన దగ్గర 5గ్రాముల కోకైన్ ను తీసుకున్నాడు. 2025 మే 31న రాజేశ్ మంగళగిరి కి వెళ్లి ఫణిరాజు కు 15 గ్రాముల కోకైన్ విక్రయించాడు. ఇదంతా నైజిరియా కు చెందిన చుక్కు మేకా విస్టమ్ ఓనేకా తో కలసి చేస్తున్నారు. ఈ నెల 22న అల్కాపూరి కాలనీ లో కోకైన్, ఎక్టసీ పిల్స్ ను విక్రయిస్తుండగా తెలంగాణ నార్కోటిక్ బ్యూరో పోలీసులు, నార్సింగ్ పోలీసులు ఆ స్థావరంపై దాడి చేసి చుక్వు మేకా విస్గమ్ ఓనేకా (22), తో పాటు గోపిశెట్టి రాజేశ్(40), బొమ్మదేవర వీరరాజు (32) లను అరెస్ట్ చేశారు. వారి నుంచి 107 గ్రామలు కోకైన్, 25 గ్రాముల ఎక్స్ టాసి పిల్స్ ఆరు మోబైల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.30లక్షల వరకు ఉంటుందని డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎవరైన మత్తు పదార్థాలు కలిగి ఉన్నట్లు తెలిస్తే 8712671111, 1908 లకు సమాచార మివ్వవచ్చన్నారు.



మాట్లాడుతున్న సక్రూ నాయక్ తదితరులు

# కార్మిక హక్కులను కాపాడాలి

బుద్వేల్, జూన్ 23 (ప్రభాత ఉదయం): కార్మికుల హక్కుల సాధన కోసం జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడానికి కార్మిక లోకం ముందుకు రావాలని జీహెచ్ఎంసీ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమావత్ సక్రు నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం బుద్వేల్ లోని ఏఆర్ దేవరాజ్ భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గతంలో ఉన్నటువం టు 29 కార్మిక చట్టాలను పునరుద్దరించాలన్నారు. 23 నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఉప సం హరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కె. నర్సిం హ్మారెడ్డి, సహయ కార్యదర్శి ఎండీ షఫీ తదితరులు పాల్గొన్నారు.



### శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ
# ఆశయాల కోసం పనిచేయాలి

**అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ**

**అత్తాపూర్ డివిజన్‌ల ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి**

రాజేంద్రనగర్,జూన్23(ప్రభాత ఉదయం)అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్ గూడ వై జంక్షన్ వద్ద బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివాస్ ను నిర్వహించారు.వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ మాట్లాడుతూ ...శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. శంకర్,మల్లారెడ్డి,కొమురయ్య,సాబాద విజయ్ కుమార్, రాచూరి రాజశేఖర్,రమేష్,జయనంద్ రెడ్డి, జగన్,వెంకటరెడ్డి,రాజీవ్,సతీష్,లఖన్,రాము, భరత్, విజయ్,స్వామి,శ్రీధర్ రెడ్డి,ప్రవీణ్,జితేందర్ సింగ్,నరేష్, అనురాధ, శివరాజ్ రెడ్డి,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి లో డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్ కు వినతి పత్రం అందచేస్తున్న వనం శ్రీరామ్ రెడ్డి

# పాండురంగానగర్ వరిసర బస్తీలలో వీధి దీపాలు ఏర్పాటు చేయించండి

బుద్వేల్, జూన్ 23(ప్రభాత ఉదయం):బోనాల ఉత్సవాల నేపథ్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ పరిధిలోని పాండురంగానగర్, రాంబాగ్, శివాజీనగర్, తేజస్వీనగర్ కాలనీ, మారుతీనగర్ లలో వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలని అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వనం శ్రీరాంరెడ్డి కోరారు. ప్రస్తుతం ఈ ప్రాంతాలలో రాత్రి వేళలలో అంధకారం నెలకొందన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ లో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ కు వనం శ్రీరాంరెడ్డి వినతి పత్రం అందజేశారు. అమ్మవారి దేవాలయాల పరిసరాలలో పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. కార్యక్రమంలో శివకుమార్, జైహింద్ రెడ్డి, మారుతీరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



చైతన్య విలాస్ కాలనీ రామాలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డి

# ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి

**మేకల వనితా దామోదర్ రెడ్డి**

బుద్వేల్, జూన్ 23 (ప్రభాత ఉదయం) : ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో, ఖాళీ ప్రదేశాలలో, కమ్యూనిటీ హాల్లలో, దేవాలయ పరిసరాలలో మొక్కలు నాటాలని బీజేపీ రం గారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆమె ఉప్పర్ పల్లి చైతన్య విలాస్ కాలనీ రామాలయం, హైదరూడ సప్తగిరి వెంకటేశ్వర స్వామీ దేవాలయం ఆవరణలో బీజేపీ నాయకులతో కలసి మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతు, మొక్కలు పెంచడం వల్ల వాతావరణ సమతుల్యతను కాపాడిన వారమౌతామన్నారు. వర్షాలు సమృద్ధిగా కురువడానికి చెట్లు దోహదం చేస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణ చాలా ముఖ్యమన్నారు. వాతావరణ మార్పులకు మొక్కలు పెంచకపోవడం, భూ గర్భ జలాలను పెంపొందించే కార్యక్రమాలు చేపట్టకపోవడమే అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ మేకల దామోదర్ రెడ్డి, బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్, శ్రీపాల్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



# అత్తాపూర్ డివిజన్‌లో ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఘనంగా నివాళులు

రాజేంద్రనగర్,జూన్23(ప్రభాత ఉదయం) అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్ గూడ వై జంక్షన్ వద్ద బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివాస్ ను నిర్వహించారు. డాక్టర్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్,మల్లారెడ్డి,కొమురయ్య,సాబాద విజయ్ కుమార్,రాజశేఖర్, రమేష్, జయనంద్ రెడ్డి, జగన్,వెంకటరెడ్డి,రాజీవ్,సతీష్,లఖన్,రాము, భరత్,విజయ్, స్వామి,శ్రీధర్ రెడ్డి, ప్రవీణ్,జితేందర్ సింగ్,నరేష్,అనురాధ,శివరాజ్ రెడ్డి,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



క్షయ వ్యాధి అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకురాలు కె ఉమా మహేశ్వరి రెడ్డి

### క్షయ వ్యాధి నిర్మూలనకు
# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

బుద్వేల్, జూన్ 23 (ప్రభాత ఉదయం) : ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమ 0లో బాగంగా సోమవారం రాజేంద్రనగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో పాండురం గానగర్ బస్తీ దవాఖాన ప్రాంగణంలో ప్రజలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు కె. ఉమా మహేశ్వరీరెడ్డితో పాటు పలువురు డాక్టర్లు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. డాక్టర్ అరుణ, డాక్టర్ జాఫర్ లు ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు.



అగ్రికల్చరల్ బిజినెస్ మేనేజ్మెంట్ డిగ్రీ కోర్సుల ప్రారంభం లో పాల్గొన్న అధికారులు

# అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ ద్వారా వ్యవసాయదారులకు మేలు చేయాలి

బుద్వేల్, జూన్ 23 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ మేనేజ్మెంట్ (మేనేజ్) లో అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ పై పీజీ ప్రోగ్రామ్ ను సోమవారం ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ ప్రారం భించారు. 30వ బ్యాచ్ అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ కోర్సులో 17 రాష్ట్రాలకు చెందిన 120 మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుతున్నారన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న విధ్యను వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రైతాంగం క్షేమం కోసం ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో మేనేజ్ ప్రిన్సిపల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆనందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందచేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకురాలు హేమా జిల్లోజు

బుద్వేల్, జూన్ 23(ప్రభాత ఉదయం) : రంగారెడ్డి జిల్లాలో విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ యాక్ట్ 2009) ను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అమ్ ఆద్మీ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకురాలు హేమా జిల్లోజు మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలలో ఫీజుల నియంత్రణ చేపట్టాలన్నారు. పుస్తకాల పేరుతో, డ్రెస్ ల పేరుతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఇష్టానుసారంగా దండుకుంటున్నారని వాపోయారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకం. మౌళిక సదుపాయాల కల్పన కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. చాలా పాఠశాలల్లో విద్యార్థులకు మరుగు దొడ్లు సరిగ్గా లేవన్నారు. ప్రభుత్వం ప్రతి పాఠశాలలో మరుగు దొడ్లు నిర్మించాలన్నారు.

# జాతీయ స్థాయిలో నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్‌కు మొదటి బహుమతి



నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ కు అవార్డు అందచేస్తున్న కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్లు రవాణా రహదారుల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా



నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ శాస్త్రవేత్తలను అభినందిస్తున్న కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరీ

బుద్వేల్ , జూన్ 23(ప్రభాత ఉదయం) : న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదాన్ లో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించిన అంతర్జాతీయ వ్యవసాయం, ఉద్యానవనం, ఆర్గానిక్ ఎక్స్ ఫొ -2025లో రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) కు ప్రథమ బహుమతి లభించింది. అవార్డును కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణ, రహదారుల శాఖ సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా సోమవారం ప్రదానం చేశారు. నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ సమర్థవంతమైన మార్గదర్శనంలో ఎక్స్ ఫో ఎగ్జిబిషన్ స్టాల్ నిర్వాహణలో ఎక్స్ టెన్షన్ సిస్టమ్స్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ డాక్టర్ ఆర్ వెంకట కుమార్. రీసెర్చ్ సిస్టమ్ మేనేజ్మెంట్ విభాగం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎస్ శివ కుమార్ కీలక పాత్ర వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీటీవో డాక్టర్ లక్ష్మణ్ ఆహిరే. శేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# బాలానగర్ సీతాఫలం భౌగోళిక గుర్తింపుకై దరఖాస్తు

హైదరాబాద్, జూన్ 23(ప్రభాత ఉదయం) భారతదేశం గుర్తింపు పొందిన బాలానగర్ సీతాఫలం రాష్ట్ర 19వ భౌగోళిక గుర్తింపు కోసం దరఖాస్తు చేసింది. తెలంగాణ ఉద్యాన ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా, ప్రఖ్యాత బాలానగర్ సీతాఫలం అధికారికంగా 23 జూన్ 2025న క్లాస్ 31 కింద భౌగోళిక సూచిక (%+×%) రిజిస్ట్రేషన్ కోసం వ్యవసాయ , ఉద్యానవన ఉత్పత్తులను కవర్ చేసే %+×% దరఖాస్తు సంఖ్య 1569తో దాఖలు చేయబడింది. ఈ దాఖలు తెలంగాణ నుండి 19వ %+×% దరఖాస్తును సూచిస్తుంది. ఇది రాష్ట్రం తన ప్రత్యేక ఉద్యాన గుర్తింపును సంరక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి పెరుగుతున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) నుండి నిధుల సహాయంతో మూడు కీలక రైతు ఆధారిత సంస్థల తరపున %=వంశీశ్రీబ్వ4ఖ్రా%కి చెందిన %+×% ప్రాక్టీషనర్ సుభాజిత్ సాహా ఈ దరఖాస్తును దాఖలు చేశారు. ముఖ్యంగా, ఈ అప్లికేషన్‌ను సాంకేతికంగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న డాక్టర్ పిడిగం సైదయ్య రూపొందించారు. శాస్త్రీయ డాక్యుమెంటేషన్‌ను సంకలనం చేయడంలో, పండ్ల ప్రత్యేకమైన ఉద్యాన-స్వరూప లక్షణాలను ధృవీకరించడంలో డాక్టర్ సైదయ్య కీలక పాత్ర పోషించారు. బాలానగర్ సీతాఫలం మందపాటి తొక్క, అధిక గుజ్జు కంటెంట్, కనీస విత్తనాలు, సహజంగా తీపి రుచి మరియు దీర్ఘకాలం నిల్వ ఉండే తో కూడిఇతర రకాల నుండి దీనిని వేరు చేసే లక్షణాలు కలిగి ఉంది. తాజా వినియోగం, పారిశ్రామిక ప్రాసెసింగ్ రెండింటికీ అత్యంత అనుకూలంగా ఉంటాయి. దీని ప్రత్యేకత అడవి అటవీ పెరుగుదల, దేశీయ సాగు , సరిహద్దు తోటలతో సహా ఈ ప్రాంతం యొక్క విభిన్న ఉద్యాన-వాతావరణ పరిస్థితులకు సరిపోతుంది. ఇవన్నీ పండ్ల విలక్షణమైన నాణ్యత వాణిజ్య సాగుకు దోహదం చేస్తాయి. భారతదేశంలోని బీడ్ సీతాఫలం (మహారాష్ట్ర), సియోని



సీతాఫల మొక్కను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ సైదయ్య



పండిన సీతాఫలం

సీతాఫాల్ (మధ్యప్రదేశ్), కాంకేర్ సీతాఫలం (ఛత్తీస్‌గఢ్) వంటి %+×% రక్షణ పాటు నమోదు చేసిన 4వ %+×% ఇది. ఇది భారతదేశ గొప్ప ప్రాంతీయ జీవవైవిధ్యాన్ని మరింత హైలైట్ చేస్తుంది.

"నాబార్డ్ మద్దతుతో మరియు రైతు సమిష్టి నేతృత్వంలోని ఈ %+×% చొరవ, అధికారిక గుర్తింపు అట్టడుగు స్థాయిలో విలువను ఎలా సృష్టించగలదో నొక్కి చెబుతుంది, అదే సమయంలో అధిక-నాణ్యత, మూల-అనుసంధాన ఉత్పత్తులకు కేంద్రంగా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఈ వాదనకు మద్దతు ఇవ్వడానికి అవసరమైన శాస్త్రీయ ఆధారాలను అందించడంలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం యొక్క ప్రమేయం చాలా ముఖ్యమైనది" అని శ్రీ సాహా అన్నారు. మంజూరు చేసిన తర్వాత, %+×% ట్యాగ్ చట్టపరమైన రక్షణను అందిస్తుంది, బ్రాండ్ గుర్తింపును బలోపేతం చేస్తుంది మరియు బాలానగర్ కస్టర్డ్ ఆపిల్‌కు ప్రీమియం దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్ యాక్సెస్‌ను అందిస్తుంది. ఇది అధీకృత వినియోగదారు నమోదు, నిర్మాణాత్మక ప్యాకేజింగ్ మరియు మూల-ఆధారిత మార్కెటింగ్ వ్యూహాలకు పునాది వేస్తుంది, స్థానిక రైతులను శక్తివంతం చేస్తుంది మరియు స్థిరమైన గ్రామీణ అభివృద్ధికి మద్దతు ఇస్తుంది. ఈ దరఖాస్తు ప్రస్తుతం భారతదేశ భౌగోళిక సూచికల రిజిస్ట్రీ సమీక్షలో ఉంది.

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజి రెడ్డి ఆదేశాల మేరకు, ఈ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, బాలానగర్ సీతాఫలం పండించే ప్రాంతాల నుండి అవసరమైన సమాచారాన్ని సేకరించారు. బాలానగర్ సీతాఫలం సాగు ప్రాంతాలను పరిశీలించి, రైతులు, సాగుదారులతో కలిసి పని చేశారు. తెలంగాణలోని వారసత్వ ఉద్యానవన పంటలను రక్షించడానికి విశ్వవిద్యాలయం కృషి చేస్తోందని, మరో 6 ఉద్యాన పంటలు ఉన్నాయని, క్షేత్ర పరిశోధనలు, రైతులతో చర్చించి, తర్వాత వీటిని దాఖలు చేస్తామని కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజి రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్, వికారాబాద్ , రంగారెడ్డి జిల్లాలోని సీతాఫలం రైతులు, సాగుదారుల జీవన ప్రమాణాలను పెంచడానికి, గ్రామీణ వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను పెంపొందించడానికి ఈ ప్రాజెక్టు ద్వారా నాబార్డ్ కృషి చేస్తోందని నాబార్డ్ సీజీఎం ఉదయ భాస్కర్ తెలిపారు. బాలానగర్ సీతాఫలం అధ్యయనం బృందంలో మహబూబ్‌నగర్ డి డి ఎం పి మనోహర్ రెడ్డి ఉన్నారు.



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా షేక్ కు వ్యాధి పత్రం అందజేస్తున్న జర్నలిస్ట్ ప్రతినిధులు

## వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**టీజేయు జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్**

**టీజేయు ప్రధాన కార్యదర్శిగా మంచికట్ల రాజేష్**

జనగామ,జూన్ 23 (ప్రభాత ఉదయం): జిల్లా కేంద్రంలో సోమవారం రోజున స్థానిక బతుకమ్మ కుంటలో జనగామ జిల్లా అధ్యక్షుడు భూసా రమేష్ అధ్యక్షతన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సన్నాక సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఆదేశాల మేరకు జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంచు కట్ల రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ ఉపాధ్యక్షులు దిగోజు సాంబయ్య ప్రచార కార్యదర్శిగా చిలువేరు మహేందర్ సహాయ కార్యదర్శులుగా సాతేలి రాజు ఎండి అప్రోచ్ కోశాధికారిగా చెల్లోజు నవీన్ చారి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమం హనుమంతరం జనగామ జిల్లా అధ్యక్షుడు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ గారిని కలిసి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని స్థలాలు కలిగి ఉన్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లను మొదటి ప్రాధాన్యతగా తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనిని సానుకూలంగా స్పందించిన జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా షేక్ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలు పరిష్కరించే దిశగా మేము కృషి చేస్తున్నామని వర్కింగ్ జర్నలిస్టులందరికీ సంస్థ న్యాయం కల్పిస్తూ త్వరలోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు



పదవ తరగతి ఫలితాల్లో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు నగదు అందజేసి సన్మానిస్తున్న సీడ్ ఆర్గనైజర్ శేషం పల్లి నరసింహులు

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం

**విద్యాభిలాషి శేషంపల్లి నరసింహులు**

**పదవ తరగతి మండల టాపర్లకు ప్రోత్సాహక 30 వేల నగదును అందజేసిన శేషంపల్లి నర్సింహులు**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 23(ప్రభాత ఈ) విద్యుత్ తోనే అభివృద్ధి సాధ్యమవు తుందని అందుకోసం విద్యార్థులను తల్లిదండ్రులు ఉన్నత విద్య కోసం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సీడ్ ఆర్గనైజర్,విద్యాభిలాషి శేషంపల్లి నరసింహులు అన్నారు. సోమవారం మల్దకల్ మండలం కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన మండల స్థాయి పదవ తరగతి టాపర్లకు జరిగిన సన్మాన కార్యక్రమం లో విద్యాభిలాషి శేషంపల్లి నరసింహులు పాల్గొని నగదు అందజేసే సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను ఉన్నత చదువులు చదువుకోలేదని, విద్యార్థిని విద్యార్థులు తమ చదువులను పదవ తరగతితో ఆపకుండా ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. అందుకొరకే 10వ తరగతిలో మండల మండల స్థాయి టాపర్ లకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది ప్రోత్సాహక బహుమతులు ఇస్తున్నానని ,ఈ ప్రోత్సాహక నగదును విద్యార్థులు తమ ఉన్నత చదువులకు ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే విద్యాప్రదాత శేషంపల్లి నర్సింహులు చేతులమీదుగా పదవ తరగతి మండల స్థాయి టాపర్లకు 30 వేల నగదు పారితోషకాలు పంపిణీ చేశారు .వారి తల్లిదండ్రులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సన్మానించారు .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్ మాట్లాడుతూ... విద్యార్థులను నగదు పారితోషికం అందజేసి వారి తదుపరి చదువులకు ప్రోత్సహిస్తున్న శేషంపల్లి నర్సింహులు లాంటి వ్యాపారవేత్తలు విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయనను పాఠశాల తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. మల్దకల్ మండల టాపర్ అఖిల్, సాయి కిరణ్ రెడ్డి లకు మొదటి బహుమతి 5వేల రూపాయలు చొప్పున,రెండో బహుమతి శివ,ఎల్క రవిలకు 4వేల చొప్పున, మూడో బహుమతి అరుణ్ కుమార్,శివ ప్రసాద్, అభిషేక్, సానియా బేగం లకు రు.3000 లో చొప్పున అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సురేష్ , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నరేష్ , రమేష్ , మహేష్, రేణుక , రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ బాలరాజు , రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ నారాయణ రెడ్డి ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రాజేశ్వర్ రెడ్డి, జి భరత్ తదితరులు పాల్గొన్నారు.




మాజీ ఉప సర్పంచ్ గంగుల శ్రీనివాసరెడ్డి పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్

## అడ్డాకుల గ్రామం మాజీ ఉపసర్పంచ్ గంగుల శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్

అడ్డాకుల, జూన్ 23(ప్రభాత ఉదయం) అడ్డాకుల గ్రామం మాజీ ఉపసర్పంచ్ గంగుల శ్రీనివాస్ రెడ్డిని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎం ఆర్ పరామర్శించారు. గంగుల శ్రీనివాసరెడ్డి కు వారంరోజుల క్రితం హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ లో బైపాస్ సర్జరి ఆపరేషన్ జరిగింది.విషయం తెలిసిన మన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సోమవారం వెళ్లి పరామర్శించి సంబంధిత వైద్యులను శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుత ఆరోగ్యపరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారి కుటుంబసభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. గంగుల శ్రీనివాస్ రెడ్డి ని పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే జీఎంఆర్ తో పాటు మండల అధ్యక్షులు శ్రీహరి,జిల్లా కార్యదర్శి విజయమోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి,దశరథ్ రెడ్డి,వేగనాథ్,ప్రశాంత్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు పరుశరాములు, శ్రీనివాసులు,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ**



గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 23(ప్రభాత ఉదయం)ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. సోమవారం ధరూర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి పాల్గొని,లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అనేక పథకాలు చేపట్టిందని పేర్కొన్నారు.ఇల్లు లేని ప్రతి కుటుంబానికి స్వంత గృహం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి మంజూరైన 3,500 ఇళ్లలో ధరూర్ మండలానికి తొలి విడతలో 830 ఇండ్లు కేటాయించామని తెలిపారు.ఇండ్ల నిర్మాణ ప్రక్రియ పూర్తిగా డిజిటల్ పద్ధతుల్లో జరుగుతోందని, లబ్ధిదారుల స్థలాలపై గూగుల్ మ్యాప్,ఫోటోలు,రికార్డుల ఆధారంగా భూమి ధృవీకరణ జరిగిందని తెలిపారు.నిర్మాణం ప్రారంభం నుండి ప్రతి దశను ప్రభుత్వ యాప్‌లలో నమోదు చేస్తూ, బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత దశల వారీగా రూ.5 లక్షల వరకు నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి మంజూరు చేయబడుతోందని వివరించారు. ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇల్లు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని అన్నారు.6 నెలల్లోగా ఇళ్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.రెండో విడత ఇండ్ల మంజూరు త్వరలో జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా,రేషన్ కార్డులు,సన్న బియ్యం వంటి పథకాలు అన్నీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకునే విధంగా కొనసాగుతున్నాయని,ఈ సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు వస్తోందని అన్నారు. ఈ సందర్భంగా గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం ప్రత్యేక కృషి చేస్తున్నామని,ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రతీ ఇంటికీ చేరుతున్నాయని అన్నారు. ప్రతి పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ పథకం సాకారం చేస్తోందని తెలిపారు.గద్వాల్ నియోజకవర్గానికి మంజూరు చేసిన 3500 ఇందిరమ్మ ఇళ్లలో 830 ఇళ్లు ధరూర్ మండలానికే కేటాయించడం గర్వకారణమని పేర్కొన్నారు.ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ అవుతున్నందున,ఎలాంటి మధ్యవర్తిత్వానికి అవకాశం లేకుండా పారదర్శకంగా పథకం అమలవుతోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు అన్ని సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.గతంలో ప్రజలు త్రాగునీరు,సాగునీరు కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడ్డారని, చాలామంది వలసల బాట పట్టిన పరిస్థితి నుండి నేటి అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని తెలిపారు.నెట్టెంపాడు ప్రాజెక్టుతో సాగునీరు అందుబాటులోకి రావడం ద్వారా ప్రజలు తమ భూముల్లోనే పంటలు పండించగలుగుతున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని □5000 నుంచి □6000కు పెంచి భరోసానిచ్చింది తెలిపారు.మహిళలకు భారం తగ్గించేందుకు ప్రభుత్వం రూ.200 వరకు ఉచిత విద్యుత్,అలాగే తెలంగాణలో ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించిందని తెలిపారు.గతంలో పిల్లలు చదువు కొనసాగించలేని పరిస్థితిలో ఉండగా,ఇప్పుడు ధరూర్ మండలంలో పదవ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యా అవకాశాలు కలగడంతో, విద్యార్థులు,మహిళలు స్థానికంగానే ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం పొందుతున్నారని అన్నారు. గ్రామాల్లో అన్ని మౌలిక వసతుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వంతో కలిసి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు,ప్రజలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించిన కమిషనర్



వరంగల్ జూన్ 23 ( ప్రభాత ఉదయం బ్యూరో): ప్రజా సమస్యలను పరిశీలించి అధికారులు త్వరగా పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు .వరంగల్ లోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వయంగా ప్రజలను నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తులు పెండింగ్లో లేకుండా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



ఎస్పీ శ్రీనివాసరావుకు పూల మొక్కను అందజేస్తున్న బరోసా కేంద్రం సిబ్బంది

## మహిళలకు బరోసా కేంద్రం అండగా నిలవడం అభినందనీయం

**జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 23(ప్రభాత ఉదయం)లైంగిక వేధింపులకు గురైన మహిళలకు ఒకే గొడుగు క్రింద వైద్య, న్యాయ, కౌన్సిలింగ్,సైకలాజికల్ సపోర్ట్ అందిస్తూ బరోసా కేంద్రం అండగా నిలవడం అభినందనీయం అని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు.భరోసా కేంద్రం యొక్క 3 వ వార్షికోత్సవంను జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో బరోసా సిబ్బంది బాధిత మహిళతో ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా భరోసా డబ్ల్యు ఎస్ఐ స్వాతి భరోసా కేంద్రం లో ఇప్పటి వరకు నమోదైన కేసుల వివరాలు, బాధితులకు అందిస్తున్న కౌన్సెలింగ్, వైద్య, విద్య, న్యాయ సహాయాల తో పాటు కొంత మంది బాధితులకు అందిస్తున్న తక్షణ ఆర్థిక సహాయం వివరాలు జిల్లా ఎస్పీకి వివరించారు. భరోసా కేంద్రానికి వచ్చిన బాధితుల్లో కొంతమంది పదవ తరగతి విద్యార్థులను ప్రశంసిస్తూ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ లైంగిక వేధింపులకు గురైన బాధితులకు స్టేట్మెంట్ రికార్డు పకడ్బందీగా నిర్వహించడం తో పాటు మెరుగైన వైద్య, న్యాయ, కౌన్సిలింగ్ సేవలు అందించాలని అన్నారు . అలాగే బాధిత మహిళలు ఎలాంటి చులకన బావానికి గురికాకుండా కౌన్సిలింగ్ ఇవ్వడం తో పాటు భవిష్యత్ లో వారి కళ్ళ మీద వారు ఆర్థికంగా నిలబడేలా బరోసా కల్పించాలని బరోసా సిబ్బంది కి సూచనలు, సలహాలు ఇవ్వాలనీ ,భరోసా కేంద్రానికి వచ్చిన బాధితులకు ఎల్లవేళల అండగా నిలబడుతూ, 24 గంటలు భరోసా అందుబాటులో ఉంటూ, నిబద్ధతతో సేవలు అందించాలని అన్నారు. ఇప్పటి వరకు బరోసా సిబ్బంది అందిస్తున్న సేవల తీరుని ప్రశంసిస్తూ భరోసా సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో గద్వాల డీఎస్పీ మొగిలయ్య, భరోసా కోఆర్డినేటర్ శివాని, స్రవంతి, శ్వేత, శిరీష,కవిత, కీర్తి పాల్గొన్నారు.



## ప్రజావాణికి 68 ఫిర్యాదులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 23(ప్రభాత ఉదయం) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 68 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ వర్శిటీలో పీజీ, పీహెచ్‌డీ చేస్తున్న విద్యార్థులకు

# నెల నెల ఇచ్చే స్టైఫండ్‌ను పెంచాలి


రాజేంద్రనగర్ వ్యవసాయ కలశాల గేటు ముందు గల రోడ్డు లో బైఠాయించిన పేజీ, పీహెచ్ డీ విద్యార్థులు


విద్యార్థులతో చర్చలు జరుపుతున్న రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం గోవర్ధన్, తదితరులు

బుద్వేల్, జూన్ 23(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో పీజీ, పీహెచ్ డీ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు రోడెక్కారు. తమకు నెల నెల ఇచ్చే స్టైఫండ్ ను పెంచాలని డిమాండ్ చేస్తు 20 రోజులుగా ప్రభుత్వం చుట్టు తిరిగినా ఫలితం లేకపోవడంతో సోమవారం రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల గేటు ముందు గల రోడ్డుపై బైఠాయించారు. సెమిస్టర్ కు రూ.30వేలు ఫీజు తీసుకుంటున్నారని, సంవత్సరానికి 10శాతం ఫీజు పెంచుతున్నారని గుర్తు చేశారు. 2011 నుంచి వర్శిటీ లో పీజీ, పీహెచ్ డీ విద్యార్థుల స్టైఫండ్ లను మాత్రం పెంచడం లేదన్నారు. వీజీ విద్యార్థులకు నెలకు రూ. 5వేలు, పీహెచ్ డీ విద్యార్థులకు నెలకు రూ. 7వేలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. తాము పీజీ విద్యార్థుల స్టైఫండ్ ను రూ. 12వేలుగా, పీహెచ్ డీ విద్యార్థుల స్టైఫండ్ ను రూ. 15వేలుగా పెం చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విషయమై వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్నామని, ప్రభుత్వం దృష్టికి కూడా తమ సమస్యలను తీసుకువెళుతున్నామన్నారు పీజీ, పీహెచ్ డీ విద్యార్థుల ఒక సైంటిఫిక్ పేపర్ పబ్లికేషన్ చేయాలంటే రూ.30వేల వరకు ఖర్చు వస్తుందన్నారు. ఈ నేపధ్యంలో తమకు నెల నెల ఇచ్చే స్టైఫండ్ ను పెంచాలని డిమాండ్ చేశారు. పీజీ, పీహెచ్ డీ విద్యార్థులు రోడ్డుపై బైఠాయిం చడంతో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.గోవర్ధన్ తో పాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థుల వద్దకు వచ్చి చర్చలు జరిపారు. స్టైఫండ్ పెంచడం ప్రభుత్వం చేతుల్లో ఉందని, ప్రభుత్వం దృష్టికి మీ సమస్యలను ఇప్పటికే వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య తీసుకువెళ్లారని తెలియజేశారు. రెండు రోజుల సమయం ఇవ్వాలని, ఆ తర్వాత వైస్ చాన్సలర్ తో కలసి స్టైఫండ్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. దానికి విద్యార్థులు ఒప్పుకోకపోవడంతో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య తో విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేయించారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడిన ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ప్రభుత్వం దృష్టికి స్టైఫండ్ పెంచాలని తీసుకువెళ్లామని, వారు ఎప్పుడు పెంచితే అప్పుడు విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫీజులు భారం అనిపిస్తే విద్యార్థులందరికి బ్యాంకు ద్వారా లోన్ ఇప్పిస్తామని, కొద్ది కొద్దిగా చెల్లించుకోవచ్చున్నారు. దానికి శాంతించిన విద్యార్థులు తమ నిరసనను విరమించుకున్నారు.










ప్లకార్డులతో నిరసనలో పాల్గొన్న విద్యార్థులు

# జోగులాంబ గద్వాల్ జిల్లాలో విత్తనోత్పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించండి

**రైతు కమిషన్ చైర్మన్ కొదండ రెడ్డి.**

**రైతు కమిషన్ కార్యాలయంలో సీడ్ కంపెనీలతో సమావేశాన్ని నిర్వహించిన రైతు కమిషన్.**

**ఆర్గనైజర్ల వ్యవస్థ బాగాలేదని స్పష్టం చేసిన కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి**

**సీడ్ కంపెనీలు.. విత్తనోత్పత్తి చేసే రైతుల కోణంలో ఆలోచన చేసి నష్టపరిహారం ఇవ్వండి.**

**నష్టపరిహారం చెల్లించడానికి ముందుకొచ్చిన సీడ్ కంపెనీలు..**

**ఒకటిరెండు రోజుల్లో నష్టపరిహారం చెల్లింపుపై స్పష్టత**




గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 23(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల్ జిల్లాలో పత్తి విత్తనోత్పత్తి చేసే రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీడ్ కంపెనీలకు సూచించారు రైతు కమిషన్ చైర్మన్ కొదండ రెడ్డి. ఈ మధ్య కాలంలో గద్వాల్ జిల్లాలో విత్తనోత్పత్తి చేసే రైతులకు జీవోటీ పేరుతో సీడ్ కంపెనీలు మోసం చేస్తున్నాయని కమిషన్ దృష్టికి వచ్చిన విషయం తెలిసిందే. రైతుల ఫిర్యాదులతో ఈనెల జూన్ 13న గద్వాల్ జిల్లాలో పర్యటించి అక్కడి రైతుల నుండి అభిప్రాయాలను సేకరించింది. అంతేకాదు జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సమీక్ష సమయంలోనే ఆర్గనైజర్ల వ్యవహారం పై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక ఈ రోజు మరోసారి గద్వాల్ ఘటనపై బీఆర్కే భవన్ లోని రైతు కమిషన్ కార్యాలయంలో సీడ్ కంపెనీల ప్రతినిధులతో రైతు కమిషన్ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి మాట్లాడుతూ.. సీడ్ కంపెనీలు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించకుండా రైతుల కోణంలో కూడా ఆలోచన చేయాలన్నారు. తెలంగాణ విత్తనోత్పత్తికి అనువైన ప్రాంతమని, సీడ్ కంపెనీలు రైతులతో విత్తనోత్పత్తి చేయించుకోవడమే కాకుండా వారు నష్టపోయిన సమయంలో ఆదుకోవాల్సిన బాధ్యత కంపెనీలపై ఉందని గుర్తుచేశారు. ఒకట్రెండు రోజుల్లో గద్వాల్ జిల్లాలో పత్తి విత్తనోత్పత్తి చేసి నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే విషయంలో సీడ్ కంపెనీలు నిర్ణయం తీసుకోవాలన్నారు. సీడ్ కంపెనీలు ఏర్పాటుచేసుకున్న ఆర్గనైజర్ల తీరుపై కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డిలు వ్యతిరేకించారు. ఆర్గనైజర్ల వ్యవహారంతోనే సీడ్ కంపెనీలు బద్నామ్ అవుతున్న విషయాన్ని ఈ సందర్భంగా సభ్యులు వివరించారు. రైతులతో ఆర్గనైజర్లు వడ్డీ వ్యాపారం చేయడం నేరమని హెచ్చరించారు. విత్తనోత్పత్తి కోసం సీడ్ కంపెనీలు రైతులకు ఇచ్చిన విత్తనమే.. జివోటి పరీక్షలో ఎట్లా ఫెయిల్ అవుతుందని కమిషన్ సభ్యులు ప్రశ్నించారు. సుదీర్ఘంగా చర్చించిన తర్వాత సీడ్ కంపెనీలు రైతులకు నష్టపరిహారం ఇవ్వడానికి సుముఖత తెలిపాయి. ఈ సమావేశానికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సైతం హాజరై.. తనకు ఉన్న అనుభవాన్ని, అక్కడి రైతుల సమస్యలు కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. సోమవారం రైతు కమిషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రైతు కమిషన్ చైర్మన్ కొదండ రెడ్డి, సభ్యులు కేవీఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాములు నాయక్, భవానీ రెడ్డి తోపాటు కమిషన్ సలహాదారులు దొంతినర్సింహారెడ్డి, రామనుజేయులు, శ్రీనివాస్ రెడ్డి, మెంబర్ సెక్రెటరీ గోవిందు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్, గద్వాల్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.


ప్రజావాణిలో కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

## కాజీపేట రోడ్ల పైన కూరగాయలు విక్రయిస్తున్న వారి పైన చర్యలు తీసుకోవాలి

వరంగల్ జూన్ 23( ప్రభాత ఉదయం బ్యూరో):వరంగల్ నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు కాజిపేట్ రోడ్లపైన కూరగాయలు విక్రయిస్తున్న వారి పైన చర్య తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకసార్లు కమిషనర్లకి వినతి పత్రాలు ఇస్తున్నా ఎలాంటి స్పందన లేదనీ, పలుమార్లు ఎమ్మెల్యే కూడా మున్సిపల్ అధికారులను హెచ్చరించడం జరిగింది. అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగానే వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా కమిషనర్ చొరవ తీసుకొని దీనికి శాశ్వత పరిష్కారం చూడాలని కోరుకుంటున్నామనీతెలిపారు. లేనియెడల కాజీపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు అధిక సంఖ్యలో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు నిమిషానికి బిక్షపతి, రావుల కోమల, రావుల కిషన్, శ్రావణ్ , రంజిత్ పాల్గొన్నారు.



## వర్షాలు లేక విత్తనాలు మొలకెత్తక ఇబ్బందుల్లో రైతులు!

వరంగల్ జూన్ 23, (ప్రభాత ఉదయం బ్యూరో): ఉమ్మడి వరంగల్ జిల్లాలో వర్షాలు లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం రావడంతో రైతులు దుక్కులు దున్నుకొని విత్తనాలు నాటారు. అయినప్పటికీ వర్షాలు రాకపోవడంతో విత్తనాలు మొలకెత్తకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు మోటార్లు స్ప్రింకర్లు తో దుక్కులు తడుపుతున్నారు. గ్రామాల్లో వర్షాలు పడాలని కప్పతల్లి ఆటలు ఆడుతున్నారు. గత రెండు రోజులుగా అక్కడక్కడ వర్షం కురిసినప్పటికీ దుక్కి తడవడం లేదని వాపోతున్నారు.



## ప్రభుత్వ అనుమతి లేని స్కూల్‌లపై చర్యలు తీసుకోవాలి

**ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఏ బి ఎస్ ఎఫ్ నేతలు**

వరంగల్ జూన్ 23 ,(ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేటు పాఠశాలలు బ్రాంచీలను ఏర్పాటు చేసి, విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్ ఎఫ్ నేతలు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు వినతిపత్రం అందజేశారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ స్కూలు కాలేజీలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనంఅందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హాయంలోనే పేదలకు గృహ వసతి

**జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి**

కొత్తకోట, జూన్ 23(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని 13వ వార్డులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్ శివశంకర్ ఆధ్వర్యంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు నూతన ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిలువ నీడలేని నిరుపేదలైన పేదవాడి ఇంటికల సహకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ పేదలదని పేదవాడి సొంత ఇంటి కల నిజమవుతుందని తెలియజేశారు.ఇల్లు రాలేదని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని. అర్హులైన ప్రతి ఒక్కరికి మన ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ఇల్లు మంజూరు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సలీం ఖాన్, మండల ప్రచార కార్యదర్శి పి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సుల్తాన్, సయ్యద్ లాల్, ఫరూక్, బాబా అలీ తదితరులు పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు నువ్వేముల శ్రీనివాస్ రెడ్డి




## దయేరియాపై ప్రజలకు
# అవగాహన కల్పించాలి

### జిల్లా అధికారులను ఆదేశించిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ, జూన్ 23(ప్రభాత ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో డయేరియా క్యాంపెయిన్- 2025ను లాంఛనంగా సోమవారం ప్రారంభించి సమావేశం నిర్వహించారు. జూన్ 16వ తేదీ నుండి జులై 31వ తేదీ వరకు చేపడుతున్న డయేరియా ప్రచారం విస్తృతంగా చేపట్టాలని, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో, సబ్ సెంటర్లలో, పిహెచ్సి లలో, జిల్లా స్థాయిలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో 48 వేల బాలలు ఉన్నట్లు నివేదిక ఉందన్నారు. ఇంటింటికి సమాచారం వెళ్లాలని ప్రతి 10 ఇండ్లకు ఆశ, ఏఎన్ఎం లతో కలిసి ఒక బృందం వెళ్లాలని, ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు ఓఆర్ఎస్ త్రాగించాలని, జింక్ టాబ్లెట్లు వాడాలని తెలియజెప్పాలన్నారు. నిర్లక్ష్యం తగదని తల్లిదండ్రులకు సూచించాలన్నారు. ప్రతి ఇంట్లో ఒక ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ ఉండే విధంగా పిల్లల తల్లిదండ్రులకు తెలియ చెప్పాలన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరు పేదలకు ఓ వరం

## లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును అందచేసిన బండి రమేష్

కూకట్‌పల్లి, జూన్ 23 (ప్రభాత ఉదయం)నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం అని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి చెందిన నసీం ఫర్ దోస్త్ భార్య హైదర్ షరీఫ్ కి రూ. 60,000 వేలు, మూసాపేట్ కి చెందిన సీ హెచ్. ఉమా మహేష్ తండ్రి త్రిమూర్తి కి రూ. 50,000 వేలు, ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన అయేషా నయీమ్ భార్య ఖజానాయుముద్దీన్ కి రూ. 60,000 వేలు, ఫతేనగర్ డివిజన్లోని ఈ. ఇంద్రాణి కి రూ. 60,000 వేలు, బాలానగర్ డివిజన్లోని పర్విన్ జహాన్ భార్య కాజా నసీర్ అహ్మద్ కి రూ.30,000 వేల చెక్కులు మంజూరైనవి. టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 2,60,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్, ఆయాజ్, అస్లాం, హమీద్, రాజ్ పటేల్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.




# ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ 72 వ వర్ధంతి



## వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు

కూకట్‌పల్లి, జూన్ 23 (ప్రభాత ఉదయం)

భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. భారతీయ జన సాంగ్ స్థాపించడంలో శ్యాం ప్రకాష్ ముఖర్జీ ప్రముఖ పాత్ర పోషించారు. శ్యాంప్రకాశ్ ముఖర్జీ ఒకే దేశం ఒకే చట్టం ఉండాలి, బహుభార్యత్వం ఉండకూడదు అందరికి ఒకే న్యాయం ఉండాలని ఎన్నో పోరాటాలు చేశారు. వారి వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం నుండి జయంతి వరకు ప్రతిరోజు కూడా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలని బిజెపి పార్టీ ఆదేశాల మేరకు 121 పాపిరెడ్డి నగర్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాజీ అధ్యక్షులు ఏసీరెడ్డి, భూపాల్ రెడ్డి, గంగుల రాజిరెడ్డి, నరేష్, సంపత్ కుమార్, సంధ్య, కవిత, అరుణ, రజిని, రవి కుమార్ యాదవ్, లోకేష్, కామరాజు, సాయిబాబా, శ్రీశైలం, ఓంకారు, నరేష్, ఇజ్రాయిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉజ్జయిని మహంకాళి
# బోనాలకు ఆహ్వానం

### సిఎంను కలిసి పత్రిక అందించిన మంత్రులు
### 25 నుంచి 29 వరకు
### ట్యాంక్‌బండ్‌పై చేతివృత్తుల ప్రదర్శన

హైదరాబాద్ జూన్ 23 (ప్రభాత ఉదయం):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వానం అందింది. ఆషాడంలో ఉజ్జయిని మహాకాళి బోనాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెల 25 నుంచి ఆషాడంతో బోనాల సందడి నెలకొననుంది. అయితే తొలి ఆదివారం గోల్కొండ బోనాలతో సందడి నెలకొంటుంది. తరవాత ఉజ్జయిని మహాకాళి బోనాలు, తరవాత లాల్‌దర్వాజ బోనాలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఉజ్జయిన మహంకాళి బోనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సిఎం రేవంత్ రెడ్డికి అందచేశారు. ఇదిలావుంటే .బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరగనుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు బీసీ చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రదేశంలో ప్రతిష్టాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టి పాత్రలు, గౌడన్నల నీరా స్టాల్, మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసల వారి సామగ్రి, పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బీసీ వర్గాలు తయారు చేసిన కళాకృతులు, అనేక రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇవే కాకుండా నోరూరించే తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులు వండిన సంప్రదాయ చేపల వంటకాలు, సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సందర్శకులకు ప్రవేశం ఉచితమన్న ఆయన.. ఈ ప్రదర్శనకు జంట నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంత్రి కోరారు. ఈ ప్రదర్శన తిలకించి చేతివృత్తుల కుటుంబాలకు చేయూత అందించి విజయవంతం చేయాలన్నారు.

## పాక్ విమానాలకు
# గగనతల నిషేధం పొడిగింపు

న్యూఢిల్లీ: పాకిస్థాన్ ఎయిర్‌లైన్స్ విమానాలకు మన గగనతల నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం మరో నెల పాటు పొడిగించింది. జూలై 24 వరకు నిషేధం కొనసాగుతుందని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ విమానాలకు గగనతల నిషేధాన్ని విధిస్తూ ఏప్రిల్ 30న కేంద్రం నిర్ణయించిన విషయం తెలిసిందే. అనంతరం దీన్ని పొడిగిస్తూ వస్తున్నది. మరోవైపు, పాకిస్థాన్ కూడా భారత విమానాలకు తమ గగగతల నిషేధాన్ని పొడిగించింది. జూలై 24 వరకు నిషేధం కొనసాగుతుందని తెలిపింది. పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో పాక్ ఏప్రిల్ 24న గగనతల నిషేధాన్ని విధించింది

# ప్రజాసమస్యలను తప్పనిసరిగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ, జూన్ 23 (ప్రభాత ఉదయం): గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు), రోహిత్ సింగ్ (రెవెన్యూ) లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుండి విజ్ఞాపన లను స్వీకరించి.. ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈనాటి గ్రీవెన్స్ కార్యక్రమనికి 74 విజ్ఞప్తులు వచ్చాయి.

అందులో కొన్నింటి వివరాలు రఘునాధపల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన సరగండ్ల రంజిత్ తల్లిదండ్రులు చనిపోవడంతో నానమ్మ దగ్గర ఉండి పదవ తరగతి వరకు చదువుకున్నానని, నానమ్మ కూడా చనిపోవడంతో ఒంటరి వాడిగా మిగిలానని, ఉన్నత విద్య (ఇంటర్) చదివేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి అందించాడు. నర్మెట్ట మండలం సూర్యబండ తండా కు చెందిన కేలోత్ అనిత, భర్త రవి దరఖాస్తు అందిస్తూ తమకు ఇల్లు లేదని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. జనగామలోని రైతులకు వ్యవసాయంలో సాంకేతిక విజ్ఞానం అవసరముందని, అందుకు నూతన వంగడాలపై అవగాహన కల్పించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాల్సిందిగా రైతులు యమ్. యాదగిరి, రామకృష్ణ, భూక్య చందు నాయక్ లు విజ్ఞాపన అందించారు. జనగామ మున్సిపాలిటీ లో హనుమకొండ రోడ్ లోని సర్వే నెం.56 వెంచర్ పై కోర్టు కేసు కొట్టివేశారని, ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతించాలని సొసైటీ అధ్యక్షుడు నానాజీ, ఇండ్ల పట్టా దారులు వీర్ రెడ్డి, నరసమ్మ తదితరులు విజ్ఞప్తి అందజేశారు. గ్రీవెన్స్ అనంతరం వివిధ అంశాల పైన కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి సాధించాలన్నారు భూ భారతి క్రింద స్వీకరించిన దరఖాస్తులను 100% పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పెరగాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయని..ఫెర్టిలైజర్స్ కోసం రైతులు షాపులకు వస్తున్నందున.. నకిలీ విత్తనాల అమ్మకం జరగకుండా అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులపై గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా త్రాగునీటి పైన దృష్టి పెట్టాలని...ఇండ్లలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అలాగే దోమల నివారణకు ఫాగింగ్ కు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని.. మున్సిపాలిటీలో సంబంధిత అధికారులు శానిటేషన్ నిర్వహణను పక్కాగా చేపట్టాలన్నార. ఈ గ్రీవెన్స్ డే లో డిప్యూటీ కలెక్టర్ లు సుహాసిని, హనుమంత్ నాయక్,జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ లు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, డి.ఆర్.డి.ఓ.వసంత, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608